# రాబడి - వ్యయం

1. పౌరుల ఖర్చుల కోసం పౌరుల నుంచి గ్రహించిన ఆదాయం?

జ. ప్రభుత్వ రాబడి

2. పన్నుదారుని లబ్ధితో సంబంధం లేకుండా చేసే నిర్బంధ చెల్లింపులే?

జ. పన్నులు

3. ప్రభుత్వం వేటి ద్వారా వచ్చే ఆదాయం ప్రజల, వస్తు సేవలకు ఉపయోగిస్తుంది?

జ. పన్నులు

4. పన్నుల ద్వారా వచ్చే ఆదాయానికి ఉదాహరణ?

జ. ఆదాయపు పన్ను, అస్తిపన్ను

5. పన్నులు కాకుండా ప్రజావ్యవస్థల ద్వారా వచ్చే ఆదాయం?

జ. పన్నేతర ఆదాయం

6. పన్నేతర ఆదాయానికి ఉదాహరణ?

జ. జరిమానాలు, రుణాలు

7. పన్నులు, ప్రభుత్వ సంస్థల నుంచి వచ్చే ఆదాయాలు, దేశీ, విదేశీ రుణాల లోటు ద్రవ్యం, ద్రవ్యోత్పత్తి, ప్రభుత్వ ఆస్తుల అమ్మకాల ద్వారా వచ్చే ఆదాయాలు దేనిగా చెప్పొచ్చు?

జ. ప్రభుత్వ రాబడి

8. ప్రభుత్వం చేసిన అప్పును ఏమంటారు?

జ. ప్రభుత్వ రుణం

9. ప్రభుత్వం ప్రత్యక్ష , పరోక్ష పన్నులు విధించుట ముఖ్య లక్ష్యం?

జ. రాబడి

10. ప్రభుత్వ రాబడి ఎన్ని రకాలు?

జ. రెండు

11. ప్రభుత్వ రాబడిలో మొదటిది పన్ను రాబడి అయితే రెండోది ?

జ. పన్నేతర రాబడి

12. ప్రజలను పరిరక్షించుటకు, వారి సంక్షేమం కోసం ప్రభుత్వం పెట్టే ఖర్చు?

జ. ప్రభుత్వ వ్యయం

13. పన్నులు ఎన్ని రకాలు?

జ. రెండు

14. పన్ను తొలి ప్రభావం, అంతిమ ప్రభావం ఒకరి మీదే ఉండే పన్నులను ఏమంటారు?

జ. ప్రత్యక్ష పన్నులు

15. ప్రత్యక్ష పన్నులకు ఉదాహరణ?

జ. ఆదాయపు పన్ను, ఆస్తి పన్ను

16. పన్ను తొలి ప్రభావం ఒకరిపై, అంతిమ ప్రభావం మరొకరిపై ఉంటే దాన్ని ఏ పన్నుగా చెప్పొచ్చు?

జ. పరోక్ష పన్ను

17. పరోక్ష పన్నులకు ఉదాహరణ?

జ. కస్టమ్స్ సుంకాలు, అమ్మకపు పన్ను

18. పరోక్ష పన్నుల్లో పన్ను తొలి ప్రభావం ఉత్పత్తిదారునిపై పడితే అంతిమ ప్రభావం?

జ. వస్తువు వినియోగదారుడిపై ఉంటుంది

19. భారతదేశంలో పన్నులను విధించేది?

జ. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

20. కేంద్రం విధించే పన్నులను ఏమంటారు?

జ. కేంద్ర పన్నులు

21. కేంద్ర ప్రభుత్వ విధించే పన్నులకు ఉదాహరణ?

జ. ఆదాయపు పన్ను, కార్పొరేషన్ పన్ను

22. రాష్ట్ర ప్రభుత్వ విధించే పన్నులను ఏమంటారు?

జ. రాష్ట్ర పన్నులు

23. రాష్ట్ర పన్నులకు ఉదాహరణ?

జ. అమ్మకపు పన్ను, టర్నోవరు పన్ను

24. పన్నులు ఎలా విధించాలనే దాన్ని ఆధారంగా చేసుకొని పన్నులను ఎన్ని రకాలుగా విభజించొచ్చు?

జ. రెండు

25. కేంద్ర ప్రభుత్వం పరోక్ష పన్నులకు ఉదాహరణ?

జ. కస్టమ్స్ పన్ను, ఎక్సైజ్ పన్ను

SAKSHI

26. ప్రత్యక్ష పన్నులైన భూ రాబడి, ఇంటిపన్ను, స్టాంపు ఫీజు, రిజిస్ట్రేషన్ చార్జీలు ఏ ప్రభుత్వంలోకి వస్తాయి?

జ. రాష్ట్ర ప్రభుత్వం

27. పన్నులు సక్రమంగా చెల్లించడం అనేది వేటిపై ఆధారపడి ఉంటుంది?

జ. సమానత్వ సూత్రం, చెల్లించగల శక్తి

28. పన్న పరిధిలోకి వచ్చే వారి సంఖ్య, పన్ను రేటు ఏ సంబంధాన్ని కలిగి ఉంటాయి?

జ. రుణాత్మక సంబంధం

29. ప్రజావ్యయమని ఏ వ్యయాన్ని పిలుస్తారు?

జ. ప్రభుత్వ వ్యయం

30. వస్తువుల ఎగుమతుల, దిగుమతులపై విధించే పన్ను?

జ. కస్టమ్స్ పన్ను

31. సినిమా సర్వీసుల వంటి వాటిపై విధించే పన్ను?

జ. వినోదపు పన్ను

32. ఉత్పత్తి లేదా తయారు చేసిన వస్తువులపై విధించే పన్ను?

జ. ఎక్సైజ్ సుంకం

33. ఆదాయం పెరుగుతున్న కొద్దీ పన్నురేటు కూడా పెరిగితే దానిని ఏ పన్ను విధానం అంటారు?

జ. పురోగామి పన్ను

34. పురోగామి పన్ను విధానము ఏ వర్గ ప్రజలకు భారం?

జ. ధనిక వర్గం

35. తక్కువ ఆదాయ వర్గానికి చెందిన వ్యక్తులు కొనే వస్తువులపై ఎక్కువ పన్ను, ఎక్కువ ఆదాయ వర్గానికి చెందిన వ్యక్తులు కొనే వస్తువులపై తక్కువ పన్ను విధిస్తే అది ఏ పన్ను విధానం?

జ. తిరోగామి పన్ను

36. ఆదాయపు అంచెల్లో సంబంధం లేకుండా అదాయానికి అనుపాతంగా పన్ను విధిచడం?

జ. అనుపాత పన్ను

37. పన్ను విధానం దేశంలో సాంఘిక న్యాయం చేకూర్చుతూ దేనిని తగ్గించేదిగా ఉండాలి?

జ. వ్యక్తిగత అసమానతలు

38. ధనికుడు పేదవాడి కంటే ఎక్కువ పన్ను చెల్లించుట ఏ నియమం?

జ. సమతా నియమం

39. అమ్మకపు పన్ను అనేది?

జ. పరోక్ష పన్ను

40. ప్రభుత్వ వ్యయం ఆశయం?

జ. సామాజిక ప్రయోజనం

41. పన్నులు ఉత్పత్తిని నిరోధించేటట్లు ఉండకూడదని తెలిపే నియమం?

జ. ఉత్పాదకతా నియమం

42. పన్ను విధానం సరళీకృతమై అందరికీ సులభంగా అర్థమయ్యేటట్లుండాలని తెలిపే నియమం?

జ. సౌలభ్య నియమం

43. దిగుమతి సుంకం ఏ పన్ను?

జ. పరోక్షపు పన్ను

44. పన్ను తక్కువగా ఉంటే పన్ను చెల్లించే వారు?

జ. ఎక్కువగా ఉంటారు

45. ఏ వస్తువులపై పన్నును పెంచడం వల్ల సామాజిక ప్రయోజనం చేకూరుతుంది?

జ. మత్తు పానీయాలు

46. ఓ వస్తువు అమ్మకాలపై పన్ను విధిస్తే వినియోగదారుడు చెల్లించే ధర?

జ. పెరుగుతుంది

47. ప్రాణాన్ని కాపడే మందులపై పన్నులు ఎలా ఉండాలి?

జ. తక్కువగా

48. ఉత్పత్తిని, ఉపాధిని ప్రోత్సహించేటట్లుగా ఉండాల్సిన వ్యయం?

జ. ప్రభుత్వ వ్యయం

SAKSHI